జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 14 డిసెంబర్ 2025
www.prajajyothinews.com

## మూసాపేట్ ఆంజనేయ నగర్ లో గృహని ఆత్మహత్య



### భార్యాభర్తల మధ్య వివాదాలే ఆత్మహత్యకు కారణం

**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)** :మూసాపేట్ ఆంజనేయ నగర్ ప్రాంతంలో నివాసముండే ఓ గృహని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కూకట్ పల్లి సిఐ కేవి సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు నెలల క్రితం వెంకట సాయి యశ్వంత్ (27), చందన జ్యోతి (25) వివాహం చేసుకుని నగరంలోని మూసాపేట్ ఆంజనేయ నగర్ లో నివాసం ఉంటున్నారు. కాగా వెంకట సాయి యశ్వంత్ మెడ్ ప్లస్ లో

వివరాలు 2లో..



- 25 గ్రామ పంచాయతీలు,2 గ్రామాలు ఏకగ్రీవం
- 218 వార్డులకు 35 ఏకగ్రీవం
- 23 సర్పంచ్,183 వార్డు స్థానాలకు ఎన్నికలు
- ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

# రెండో విడత పోలింగ్ కు సర్వం సిద్ధం



**చేవెళ్ల డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో జరగనున్న రెండో విడత ఎన్నికలకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ లో భాగంగా చేవెళ్ల మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలో జరిగే స్థానిక ఎన్నికల్లో భాగంగా రెండు స్థానాలు చన్వెల్లి, మిర్జాగూడ గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 23 గ్రామ పంచాయతీలకు నేడు ఎన్నికలు జరగనున్నాయి. 70 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మండలంలో మొత్తం వార్డులు 218 కాగా 35 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి.183 వార్డు స్థానాలకు 469 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం వరకు కౌంటింగ్ నిర్వహించనున్నారు. అనంతరం ఫలితాలను వెల్లడించనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ సిబ్బందికి, నిర్వహణ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించారు. రెండో దశ ఎన్నికల నిర్వహణకు 257 మంది ఓపిఓలు,

వివరాలు2లో..

## ఎన్నికల విధుల పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- శంషాబాద్ డిసిపి బి.రాజేష్



వివరాలు2లో..

## యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

తాజా రాజకీయ అంశాలపై సుధీరెంగా చర్చ
హైదరాబాద్ వచ్చిన సందరరేగా మర్యాద పూర్వకంగా సమావేశం
వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రాబోతుందని వివరించిన రవీందర్ యాదవ్
కేటీఆర్ నాయకత్వంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా



## పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్

వివరాలు5లో..



# ఎన్నికల విధుల పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## - శంషాబాద్ డిసిపి బి.రాజేష్




**తలకొండపల్లి డిసెంబరు13 (ప్రజాజ్యోతి):** ఎన్నికల బందోబస్తు విధుల్లో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని శంషాబాద్ డిసిపి బి.రాజేష్ అన్నారు.రెండో విడత ఎన్నికల సందరరేగా శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసు సిబ్బందిని ఉద్దేశించి శంషాబాద్ డిసిపి బి.రాజేష్ మాట్లాడుతూ...బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ నిర్లక్ష్యం వహించకుండా,పూర్తి అంకితభావం,క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఆయన అన్నారు.ఎన్నికల విధుల నిర్వహణపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు.ఎన్నికల సందరరేగా శాంతిభద్రతలను కాపా డడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమన్నారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ నిర్లక్ష్యం వహించకుండా,పూర్తి అంకితభావం,క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలన్నారు.ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు,ప్రాంతాలను వదలవద్దన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలని సూచించారు.అనుమతిలేని వ్యక్తులను,ఓటరు కానీ వారిని పోలింగ్ కేంద్రం పరిసరాల్లోకి రానివ్వొద్దన్నారు.100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలన్నారు.ఓటర్లు సెల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ వస్తులు ఏమైనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలన్నారు.ప్రతి పోలీస్ అధికారి, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్లాలని సూచిం చారు. వ్యక్తిగతంగా ఎలాంటి నిర?యాలు తీసుకోవద్దని తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా జరిగే దుకు సిబ్బంది సమన్వయంతో క ృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని,దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ,ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి ఇతర సిఐలు, తలకొండపల్లి స్థానిక ఎస్ఐలు శ్రీకాంత్, శేఖర్,మరియు ఎస్ఐలు దాదాపు 400 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మానసిక వికలాంగులకు సేవ చేయడం అభినందనీయం

## - టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** మానసిక వికలాంగులను తల్లిదండ్రులే భారంగా భావించే నేటి పరిస్థితుల్లో వారిని చేరదీసి కోలుకునేలా సేవలందించడం నిజంగా అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. మోతీ నగర్ బబ్బుగూడ లోని జ్ఞానమాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో దాతలు ఏర్పాటుచేసిన ఆట వస్తువుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతి థిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాం గులకు సేవ చేయాలనుకోవడమే పెద్ద త్యాగ గుణానికి నిదర్శనం అన్నారు. డబ్బుతో సంబంధం లేకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అంటే ఎంతో త్యాగనిరతి ఉండాలన్నారు. పాఠశాలకు అవసరమైన సహాయాన్ని వ్యక్తిగ తంగాను, ప్రభుత్వ పరంగాను అందేలా చూస్తానన్నారు. గత 13 సంవత్సంాలుగా ఈ సంస్థ ద్వారా మానసిక వికలాంగ చిన్నారులను కంటికి రెప్పలా కాపాడు తున్న సంస్థ నిర్వాహకులు కళ్యాణి, కిరణ్ కుమార్ లను రమేష్ అభినందించారు . ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన రెండేళ్ల 'హేమంత్' ను గంటలో క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన బాలానగర్ పోలీసులు

**బాలానగర్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :**
తప్పిపోయిన రెండేళ్ల బాలుడిని గంట వ్యవధిలోనే గుర్తించి, వాట్సాప్ గ్రూప్‌ల సహాయంతో తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. బాలానగర్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి, సాంకేతికతను ఉపయోగించుకోవడంతో బాలుడు క్షేమంగా కుటుంబం చెంతకు చేరాడు.

**తప్పిపోయిన బాలుడు:**
బాలానగర్ గురుమూర్తి నగర్‌కు చెందిన మహేందర్ కుమారుడు రెండేళ్ల హేమంత్ స్థానిక పిల్లలతో కలిసి ఆడుకుంటూ అడ్రస్ తెలియక తప్పిపోయాడు. బాలుడు గిరీనగర్ ప్రధాన రహదారిపై దిక్కుతోచక తిరుగుతుండగా, స్థానికులు గమనించి అనుమానంతో వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు.

**పోలీసుల తక్షణ స్పందన:**
సమాచారం అందుకున్న వెంటనే, పెట్రోలింగ్ కార్ పోలీసులు ఖదీర్, రత్నం ఘటనా స్థలానికి చేరుకుని బాలుడిని స్టేషన్‌కు తరలించారు. అనంతరం సీఐ నర్సింహా రాజుకు సమాచారం అందించారు.పోలీసులు బాలుడి తల్లిదండ్రులను గుర్తించేందుకు వెంటనే చర్యలు చేపట్టారు. మొదట గిరీనగర్ పరిసర ప్రాంతాల్లో బాలుడి ఫోటోను పంపి ఆరా తీసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో పోలీసులు వ్యూహం మార్చి బాలుడి ఫోటోను గిరీనగర్ పరిసర ప్రాంతాల వాట్సాప్ గ్రూప్‌లలో పోస్ట్ చేసి, వివరాలు తెలిస్తే తెలియజేయమని కోరారు.

**వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా గుర్తింపు:**




తమ కుమారుడు కనిపించడం లేదని ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు వాట్సాప్ ద్వారా ఈ సమాచారం తెలుసుకున్నారు. వారు హుటాహుటిన బాలానగర్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీసులు బాలుడిని పూర్తిగా ధ్రువీకరించుకున్న తర్వాత సంతోషంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడిని కేవలం గంట వ్యవధిలో సురక్షితంగా తమకు అప్పగించిన ఇన్స్పెక్టర్ నర్సింహా రాజు నేత ృత్వంలోని పోలీసులకు హేమంత్ కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలు తెలిపారు.

# మూసాపేట్ లక్ష్మీ నరసింహ దేవాలయం ఎదురుగా ఉన్న ఇంటిలో అకస్మాత్తుగా ఎగిసిపడ్డ మంటలు

## - బాధితులను పరామర్శించి భరోసా కల్పించిన మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న ఇంటిలో అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడి పక్కన ఉన్న బైక్ మెకానిక్ షాప్ కి అం టుకుని ఇంటితో పాటు షాప్ కూడా మంటల్లో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న వెంటనే మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరు కుని ఫైర్ ఇంజన్ పూర్తిగా మంటలు ఆరిపేసే వరకు అక్కడే ఉండి బాధిత కుటు ఓంబాలకు ఓదార్చి వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# మూసాపేట్ ఆంజనేయ నగర్ లో గృహిని ఆత్మహత్య

## భార్యాభర్తల మధ్య వివాదాలే ఆత్మహత్యకు కారణం



**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :**మూసాపేట్ ఆంజనేయ నగర్ ప్రాంతంలో నివాసముండే ఓ గ ృహిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కూకట్ పల్లి సిఐ కేవి సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు నెలల క్రితం వెంకట సాయి యశ్వంత్ (27), చందన జ్యోతి (25) వివాహం చేసుకుని నగరంలోని మూసాపేట్ ఆంజనేయ నగర్ లో నివాసం ఉంటున్నారు. కాగా వెంకట సాయి యశ్వంత్ మెడ్ ప్లస్ లో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తరచుగా భార్యా భర్తల మధ్య గొడవలు జరుగుతుండడంతో మనస్థాపానికి గురైన చందనజ్యోతి ఫ్యాన్ కొక్కానికి బెడ్ షీట్ తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వెంకట సాయి యశ్వంత్ విధులు ముగించుకొని దాదాపు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఇంటికి వెళ్లి చూసేసరికి తన భార్య బెడ్ షీట్ తో ఉరివేసుకొని కనిపించింది. వెంటనే కిందికి దింపి సమీప ంలోని అమోర్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మ ృతి చెందినట్లు డాక్టర్లు ద ృవీకరించారు. మ ృతురాలు చందన జ్యోతి తమ్ముడు జింక చంద్ర కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ సుబ్బారావు తెలిపారు.

# డ్రగ్స్, గంజాయి పట్టివేత...100 గ్రాములు గంజాయి, 0.4 గ్రాముల ఎండిఎం ఏ డ్రగ్స్ స్వాధీనం

## నిందితుడు వద్ద నుండి ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం



**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ భాగ్యలక్ష్మి మొబైల్ షాప్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్టిఎఫ్ డి టీం సిఐ నాగరాజు సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రేణిగుంట్ల అజయ్ (23) అనే యువకుడు గంజాయి అమ్ముతున్నట్లు గుర్తించారు. నిందితుడి వద్ద 100 గ్రాముల గంజాయి, 0.40 గ్రాముల ఎండిఎం ఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని డ్రగ్స్ ను, ద్విచక్ర వాహనాన్ని, మొబైల్ ఫోన్ ను కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ నాగరాజు తెలిపారు.

# మహేశ్వరం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్

**-మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్**

**- ప్రజలకు అండగా ఉంటూ వారికి సేవ చేయడమే నా లక్ష్యం**





**మహేశ్వరం, డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి)** ప్రజలకు అండగా ఉంటూ వారికి సేవ చేయడమే నా లక్ష్యం అని మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్ అన్నారు. మహేశ్వరంలో ఎన్నికల్లో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయడమే నా లక్ష్యమంటూ తరం చేస్తూ ప్రజలతో మామేకమై ఆప్యాయంగా పలకరిస్తూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాభివృద్ధి గ్రామ సమస్యలు పని పనిచేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలను పెండింగ్ సమస్యలున్న వాటిని పరిష్కారం చేస్తానని నవీన్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో మహేశ్వరానికి బారుగా నిధులు తీసుకొచ్చే అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తూ గ్రామాభివృద్ధి గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా అన్ని విధాలుగా అండగా ఉంటూ వారిని ఆదుకుంటానని అన్నారు. మహేశ్వరంలో సుడిగాలి పర్యటన చేస్తూ ఇల్లులు తిరుగుతూ ప్రజలను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నవీన్ కోరారు.

# సరస్వతి గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

**- గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా అండగా ఉంటా**

**- గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**- ప్రచారంలో దూసుకుపోతున్న సరస్వతి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కంబాలపల్లి గిరిజ విషువర్ధన్ రెడ్డి**







**మహేశ్వరం, డిసెంబర్ 13,(ప్రజా జ్యోతి)** అభివృద్ధి చేసుకుందాం నిజాయతీగా ఉండే సేవకుడిని ఎన్నుకుందాం సరస్వతి గూడ గ్రామ పంచాయతి సర్పంచ్ అభ్యర్తి గా కంబాలపల్లి గిరిజ విషు?వర్ధన్ రెడ్డి పోటీలో ఉన్నారు. మహేశ్వ రం నియోజకవర్గం కందుకూరు మండలం లో సరస్వతి కూడా గ్రామం లో కాంగ్రెస్ పార్టీ తరఫున కంబాలపల్లి గిరిజ విషు?వర్ధన్ రెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.కంబాలపల్లి గిరిజ విషు?వర్ధన్ రెడ్డి ప్రచారం చేయడంలో అన్ని పార్టీల కన్నా ముందున్నారు. అమ్మ ఓటు వేయాలి అంటు ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు.ఈ సందరరేగా మాట్లా డుతూ పాలకుడిగా కాదు మీ ఇంటి సేవకుడిగా చేస్తా! పదవి కోసం రాలేదు... మన ఊరి ప్రగతి కోసం వచ్చాను! గెలిస్తే సర్పంచ్ అవుతా... కాని ఎప్పటికీ మీ మనిషిగానే ఉంటా నా బలం మీ నమ్మకం – నా లక్ష్యం మన ఊరి అభివృద్ధి అధికారం చలాయించడానికి కాదు ఆప్యాయంగా ఆదుకోవడానికి మీ ముందుకు వస్తున్నా అని కంబాలపల్లి గిరిజ విషు?వర్ధన్ రెడ్డి అన్నారు. గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని గ్రామాన్ని అన్ని గ్రామాల కన్నా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు, డ్రైనేజీ మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. గ్రామ ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరస్వతి గూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ శివగళ్ల యాదయ్య, స్థానిక ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నియోజకవర్గంలో పలు చోట్ల అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 13. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం నియోజకవర్గంలో పలు చోట్ల నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.బోయిన్ పల్లి పరిధిలోని విఠల్ నగర్ లో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ టి. ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతారామపురం గడ్డం లక్ష్మయ్య యాదవ్ కాలనీలో వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యం లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్ధించారు.

# ఘనంగా కేశవరావు జన్మదిన వేడుకలు

**- మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు కే. కేశవ్ రావు జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా జరిగాయి. జన్మదినం సందరరేగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# బాలానగర్ డివిజన్‌లో శర వేగంగా అభివృద్ధి పనులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రాజు కాలనీ (జెండా గల్లి) లో నూతనంగా నిర్మించిన విడిసిసి రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృషా?రావు సహకారంతో బాలానగర్ డివిజన్‌లో దాదాపు 90% అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తిచేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రాములు తోపాటు స్థానిక నాయకులు జేరుపోతుల రవీందర్ రావు, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, సుజాత గౌడ్, నర్రా దేవేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కందుల రమేష్, ముత్యాల మురళీధర్, మధులత తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర నాయక్ తండ ప్రభుత్వ పారశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

**- విద్యార్థులను పరామర్శించిన కొమిరిశెట్టి సాయిబాబా**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని చంద్రనాయక్ తండా ప్రభుత్వ పారశాలలో లో ఫుడ్ పాయిజన్ జరిగి, దాదాపు 44 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయా ్యరు. వారిని కొండాపూర్ ఏరియా హాస్పిటల్ కి చికిత్స కోసం తరలించారు. 44 మంది విద్యార్థులలో 6 గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో రెయిన్బో హాస్పిటల్ లో చేర్పించారు. విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా టీచర్స్ నుండి వివరాలు అడిగి తెలుసుకొని అస్వస్థత కు గురైన విద్యార్థులను పరామర్శించడానికి రెయిన్బో హాస్పిటల్ ను సందర్శించి అక్కడ ఉన్న వైద్య సిబ్బంది తో మాట్లాడి, విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించి,విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులను ఆయన కోరారు.

## నియోజకవర్గంలోనే మహేశ్వరాన్ని

# ఆదర్శమైన గ్రామంగా తీర్చిదిద్దుతా

**-ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్న**

**- మహేశ్వరం బిజెపి సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్**

**-మహేశ్వరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం నా లక్ష్యం**



**మహేశ్వరం, డిసెంబర్ 12, (ప్రజా కలం)** నియోజకవర్గంలోనే మహేశ్వరాన్ని ఆదర్శమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని మహేశ్వరం బిజెపి సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందరరేగా మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోతర్ల సుదర్శన్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ఈ సందరరేగా మహేశ్వరం గ్రామంలో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ అక్క తమ్ముడు చెల్లి బాబాయ్ పలకరిస్తూ వినూత్నంగా ప్రచారాన్ని సుదర్శన్ యాదవ్ చేస్తున్నారు. ఈ సందరరేగా సుదర్శన్ యాదవ్ మాట్లాడుతూ మహేశ్వరం గ్రామాన్ని నియోజకవర్గంలోని ఆదర్శవంతమైన గ్రామము తీర్చిదిద్దడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలను తీర్చడానికి కృషిచేసి గ్రామాన్ని అని రంగాలలో ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిస్తే కేంద్రం నిధులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజా సమస్యలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు సమస్యలను నా సమస్యలుగా భావించి పరిష్కారం చేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహేశ్వరానికి తీసుకొచ్చి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఈ సందరరేగా గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేస్తూ సర్పంచి అభ్యర్థి గుర్తు ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సుదర్శన్ యాదవ్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## సేవకులనే నాయకుడిగా ఎన్నుకోండి

**- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు కాంగ్రెస్ ప్రాధాన్యం**

**- హస్తం పార్టీ అభ్యర్థుల విజయం తథ్యం**

**- మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, డిసెంబర్ 13,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం, కందుకూరు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కాంగ్రెస్ ఇన్చార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మరోసారి కోరారు.తుక్కుగూడ కార్యాలయంలో మండల, గ్రామ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందరరేగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ పార్టీ తరపున అత్యధిక జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా వర్గాలకు ఎక్కువ సీట్లు కేటాయించామని అన్నారు.జనాభా దామాషా ప్రకారం సీట్ల కేటాయింపులో సామాజిక న్యాయం పాటించామని.. సేవ చేసే వారికే టికెట్లు ఇచ్చామని లక్ష్మారెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను ఆదరించాలని ఓటర్లకు కిచ్చెన్న విజ్ఞప్తి చేశారు.ఫస్ట్ విడత పోలింగ్ లో వచ్చిన రిజల్ట్స్ మూడో విడత మహేశ్వరం, కందుకూరు మండలాల్లో జరిగే పంచాయతీ ఎన్నికల్లో రిపీట్ అవుతుందని కె ఎల్ ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి గ్రామము వెంకట్ రెడ్డి కాలనీలో పలు సమస్యలపై పాదయాత్ర

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):** లింగంపల్లి విలేజ్ కమ్యూనిటీ భవనం పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్.శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్, వెంకట్ రెడ్డి కాలనీలో పలు సమస్యలపై,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పాదయాత్ర చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. నూతనంగా నిర్మాణ పనులు చేపడుత ున్న కమ్యూనిటీ భవనంను త్వరలోనే పూర్తిచేయిస్తానని స్థానికవాసులు రాజకీయ ాలకు, కుల మతాలకు అతీతంగా ఒకే తాటిపై ఉండి కమ్యూనిటీ భవనంలో ఏవైనా అధికారిక సమావేశాలు, విలేజ్ అభివృద్ధికి సంబంధిత సమావేశాలు ఇతర కల్చరల్ ఈవెంట్స్ నిర్వహించుకునేలా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లింగంపల్లి విలేజ్, వెంకట్ రెడ్డి కాలనీలో సీసీ రోడ్లు దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన రోడ్లు త్వరలో ప్రారంభించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.పారిశుద్ధ్యం పనులలో భాగంగా చెత్త సేకరణ పై ఆరా తీశారు. త్రాగునీటి క్లోరినేషన్ దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, అవసరం ఉన్న చోట నూతన స్ట్రీట్ లైట్స్, ప్రధాన కూడలిలలో ఐ మాస్ లైట్స్ ను దశల వారిగా ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులను ఫోన్ లో ఆదేశించారు. 10 సంత్సరాలుగా కార్పొరేటర్ గా ఉండి డివిజన్ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాలు ఎమ్మెల్యే సహకారంతో కల్పించానని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, కృష? యాదవ్,వెంకటేశ్వరరావు, కృషా?రెడ్డి, సహారా కృష?, నీలి జ్ఞానేశ్వర్,సోమయ్య, జనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్,రాజా రెడ్డి,వెంకటేశ్వర్లు, పాశం బాలరాజ్, పాశం రాజు, బ్యాగరి రాజు, వి రాజు యాదవ్, శశి కిరణ్,నిజాం,సురేష్ రాథోడ్, సయ్యద్ గఫుర్, కిషోర్ యాదవ్,కిరణ్ యాదవ్, రవి, పిల్లి అనిల్,భరత్ గౌడ్,ముబీన్,నవీన్ గౌడ్, మల్లేష్,వినయ్, విక్కీ,విజయ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

**తాజా రాజకీయ అంశాలపై సుధీరెంగా చర్చ**

**హైదరాబాద్ వచ్చిన సందరరేగా మర్యాద పూర్వకంగా సమావేశం**

**వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రాబోతుందని వివరించిన రవీందర్ యాదవ్**

**కేటీఆర్ నాయకత్వంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):ఉత్తర్** ప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తో శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందరరేగా శనివారం నాడు ఉదయం ఆయనను కలిసి తాజా రాజకీయాలపై చర్చించారు. రవీందర్ యాదవ్ తో కొద్దిసేపు ముచ్చటి ంచారు. అలాగే రవీందర్ యాదవ్ యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏఐ సమ్మిట్ లోనూ పాల్గొనాలని కోరగా, రవీందర్ యాదవ్ ఆయనతో కలిసి హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయనకు కృషు?డి ప్రతిమను అందించారు. శాలువాతో అఖిలేష్ యాదవ్ ను సత్కరించారు. ముఖ్యంగా తెలంగాణలో భారాస అధికారంలోకి రాబోతున్నట్లుగా రవీందర్ యాదవ్ అఖిలేష్ యాదవ్ కు వివరించినట్లుగా వెల్లడించారు. కేటీఆర్ నాయకత్వంలో జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజలకు కనిపిస్తుందని,కాంగ్రెస్ చేస్తున్న అరాచక పాలనను గ్రేటర్ ప్రజలు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో చూపిస్తారని స్పష్టం చేశారు. రానుంది భారాస పాలన అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**- సన్మానిస్తున్న కార్పొరేటర్ ముద్ధం నరసింహ యాదవ్**

**బోయిన్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో బీసీ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా డివిజన్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మట్టి శ్రీనివాస్‌కు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మేకల హరినాథ్,ఉదయ్ శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొని మట్టి శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

### -మదన్ పల్లి నూతన సర్పంచ్ మౌనిక ఆంజనేయులు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)** మదనపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని మదన్ పల్లి నూతన సర్పంచ్ మౌనిక ఆంజనేయులు అన్నారు.గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి గ్రామంలో సర్పంచ్ గా కృష?మోని మౌనిక ఆంజనేయులు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో తన సమీప అభ్యర్థి లత ఆంజనేయులుపై 36 ఓట్ల మెజార్టీతో మౌనిక ఆంజనేయులు గెలుపొందారు. ఈ సందరరేగా మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అన్ని అభివృద్ధి చేయడానికి తను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని పెద్దలు మహిళలు యువకులు అంతా మద్దతుతో తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మొదట సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించే కార్యక్రమాన్ని మొదలుపెడతామన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తానన్నారు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఉపసర్పంచ్ నానవత్ పాపిత, వార్డు సభ్యులు నవీన్ కుమార్, కేతావత్ దేవి, మేఘనవత్ నవ్య, గోపాల్,కట్ట కృష?, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కారం గ్రామ సర్పంచ్ గా కొత్త బిక్షపతి రెడ్డి గెలుపు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కొత్త బిక్షపతి రెడ్డి తన సమీప అభ్యర్థి కొత్త యాదగిరి రెడ్డిపై 193 ఓట్ల మెజార్టీతో కొత్త బిక్షపతి రెడ్డి గెలుపొందారు. మల్కారం నూతన సర్పంచ్ గా గెలుపొందిన కొత్త బిక్షపతి రెడ్డిని శనివారం తన నివాసంలో నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందరరేగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గ్రామంలో ముఖ్యంగా నీటి సమస్య అధికంగా ఉందని ప్రజలకు నీటి సమస్య లేకుండా త్వరగా ఆ సమస్యను పరిష్కరిస్తానన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిరుపేదలకు రావలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా పని చేస్తానన్నారు.

# పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఇల్లందుకుంట మండలంలో బీజేపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్ పాల్గొన్నారు.ఈ సందరరేగా గ్రామ గ్రామాన బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామీణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. గ్రామ పంచాయతీల బలోపేతం, పారదర్శక పాలన, మౌలిక వసతుల అభివృద్ధే బీజేపీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీజేపీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నాయకులు తెలిపారు.

# బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం :మారబోయిన రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ లో మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మల్లారెడ్డి, సంగా రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,అల్లావుద్దీన్ పటేల్, పాల్గొని, బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ లో మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ బలంగా తయారుఅయిందని,శేరిలింగంపల్లి డివిజన్ 3 డివిజన్లుగా విభజన జరగడం వలన 3 డివిజన్లు కూడా బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం అని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగినది.త్వరలో జిహెచ్ఎంసి ఎలక్షన్స్ వస్తాయని,డివిజన్ కార్యకర్తలు అందరూ రవి అన్నకు సహాయ సహకారాలు అందించాలని,అందరూ కలిసి కట్టుగా పని వేయాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి ఆర్. రవి కుమార్ యాదవ్ వెంకట్ రెడ్డి,సాయి నందన్ ముదిరాజ్,శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్, సంతోష్ ముదిరాజ్, బల్ రాజ్ గౌడ్, ఎండి.గౌస్,అనంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### - విఐపి విరామ సమయంలో వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)** తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వేడుకున్నారు.శనివారం తిరుమల తిరుపతి దేవస్థానంలో విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్యేకు దేవస్థానం వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందరరేగా మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నిరంతరం ఉండాలన్నారు.స్వామి వారి ఆశీస్సులతోనే ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇకపై కూడా వర్షాలు సమృద్ధిగా పడి పంటలు మంచిగా పండి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో తులతూగే విధంగా స్వామివారు దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.

# ఏడి షోలో హైదరాబాద్‌కు అంతర్జాతీయ కళా నైపుణ్యాన్ని తీసుకువచ్చిన బెస్పోక్ ఆర్ట్ గ్యాలరీ



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో ప్రీమియం అంతర్జాతీయ కళా సేకరణలకు గమ్యస్థానంగా ఉన్న బెస్పోక్ ఆర్ట్ గ్యాలరీ, డిసెంబర్ 5 %డ% 6 తేదీలలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ప్రదర్శనలో పాల్గొనడం ద్వారా హైదరాబాద్‌లో శక్తివంతమైన ప్రభావాన్నిచూపింది.హైదరాబాద్‌కు చెందిన చాలా మంది సందర్శకులకు, అహ్మదాబాద్ ఇప్పుడు అంతర్జాతీయ కళాకారులను సూచించే ఆర్ట్ గ్యాలరీని కలిగి ఉందని తెలుసుకోవడం ఆనందకరమైన ఆశ్చర్యం కలిగించింది ఇది ప్రపంచ ప్రతిభను శుద్ధి చేసిన క్యూరేషన్‌తో మిళితం చేసే స్థలం.గ్యాలరీ ఉనికి ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు కళా ఔత్సాహికులలో సంభాషణలకు దారితీసింది, వారు దాని వైవిధ్యమైన,అధిక-నాణ్యత సేకరణను అభినందించారు.ఆర్కిటెక్ట్‌లు ఇంటీరియర్ నిపుణులు గ్యాలరీ యొక్క కళాకృతులు తమ క్లయింట్‌లతో, ముఖ్యంగా లగ్జరీ గృహాలు,వాణిజ్య స్థలాల కోసం బెస్పోక్, స్టేట్‌మెంట్-మేకింగ్ ముక్కలను కోరుకునే వారితో బలంగా ప్రతిధ్వనిస్తాయని పంచుకున్నారు.క్యూరేటెడ్ ముక్కలు వాటి ప్రత్యేకత,చేతిపనులు ప్రపంచ కళాత్మక దృక్పథానికి ప్రత్యేకంగా నిలిచాయి.భారతీయ డిజైన్ పర్యావరణ వ్యవస్థలో ప్రపంచ స్థాయి కళను అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం అని బెస్పోక్ ఆర్ట్ గ్యాలరీ వ్యవస్థాపకుడు దేవన్ గవర్వాలా అన్నారు.హైదరాబాద్ మమ్మల్ని అదుతేమైన హృదయపూర్వకంగా స్వాగతించింది.ఆలోచనాత్మకంగా రూపొందించిన సేకరణల ద్వారా అంతర్జాతీయ కళాత్మకతను ఆధునిక భారతీయ ప్రదేశాలలోకి తీసుకురావాలనే మా దార్శనికతను ఈ ప్రతిస్పందన ప్రోత్సహిస్తుంది.ప్రముఖ డిజైన్-కేంద్రీకృత ఈవెంట్‌లలో దాని పెరుగుతున్న ఉనికితో, బెస్పోక్ ఆర్ట్ గ్యాలరీ ప్రీమియం గ్లోబల్ ఆర్ట్‌వర్క్‌ల కోసం చూస్తున్న ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు మరియు కలెక్టర్లకు విశ్వసనీయ భాగస్వామిగా తనను తాను నిలబెట్టుకుంటూనే ఉంది.

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 162వ అన్నదాన కార్యక్రమం

**- హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ చిత్రపటాన్ని అందజేసిన అభిమాని**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):**హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఈ శనివారం 162వ అన్నదాన కార్యక్రమాన్ని గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 2500 మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఇందులో భాగంగా హోప్ చైర్మన్ కొండ విజయ్కుమార్ అభిమాని స్వయంగా గీచిన చిత్రపటాన్ని హోప్ సభ్యురాలు అపర?కు అందజేశా డు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# నానాజీపూర్ గ్రామ సర్పంచ్ గా మైలారం సురేఖ గెలుపు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామ సర్పంచ్ గా బిజెపి పార్టీ బలపరిచిన మైలారం సురేఖరాజు ఎన్నికల బరిలో నిలవగా గురువారం జరిగిన పోలింగ్లో తన సమీప అభ్యర్థి మైలారం వనమాల కృష? పై 113 ఓట్ల మెజార్టీతో మైలారం సురేఖరాజు గెలుపొందారు. ఈ సందఠరేగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను అన్ని తెలుసుకుని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలను గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క అర్హులకు అందే విధంగా నిష్పక్షపాతంగా పనిచేస్తానన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు పూర్తిచేసి, ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా నూతన పైపులైన్లను వేసి పరిష్కరిస్తామన్నారు. గ్రామంలోని పెద్దలు యువకుల అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# కంటోన్మెంట్‌లో ఇందిరమ్మ బ్రేక్‌ఫాస్ట్ క్యాంటిన్ ఏర్పాటు చేయాలి: శ్రీ గణేష్

**- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్యే శ్రీగణేష్ వినతి**

**- పేదలకు 5 రూపాయల అల్పాహారం అందేలా చర్యలు**

**బోయిన్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):**కంటోన్మెంట్ లోని పేద ప్రజల కోసం జీహెచ్ఎంసీ పరిధిలో 5 రూపాయలకే భోజనం అందిస్తున్న విధానంలోనే ఇందిరమ్మ (అన్నపూర?) బ్రేక్‌ఫాస్ట్ క్యాంటిన్ ఏర్పాటు చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వర్యులు, రవాణా%--%బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు శనివారం బంజారా హిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర?న్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ వినతిపత్రం అందజేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పేద, కూలీ, కార్మిక వర్గాలకు ఉదయం అల్పాహారం అందుబాటులో ఉంటే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్‌కు కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇందిరమ్మ (అన్నపూర?) బ్రేక్‌ఫాస్ట్ క్యాంటిన్ ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.





# అఖిలేష్ యాదవ్ న కలిసిన యం బి కృషయాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):**ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ హైదరాబాద్ వచ్చిన సందఠరేగా శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. యం బి కృష? యాదవ్ తెలంగాణ యాదవ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ రాష్ట్ర అధ్యక్షులు చోళ ఓం ప్రకాష్ యాదవ్ కార్యదర్శి . బ్రహ్మానంద్ యాదవ్,రవి కుమార్ యాదవ్,ఏం గోపాల్ యాదవ్,ఎంబిఎస్ నిరంజన్ యాదవ్. ఎంబి విజయ కుమార్ యాదవ్, తదితరులు కలిసి దేశంలో ఓబీసీలకు యాదవులకు వారు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత పోలింగ్ కు సర్వం సిద్ధం

- **25 గ్రామ పంచాయతీలు,2 గ్రామాలు ఏకగ్రీవం**
- **218 వార్డులకు 35 ఏకగ్రీవం**
- **23 సర్పంచ్,183 వార్డు స్థానాలకు ఎన్నికలు**
- **ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**



**చేవెళ్ల డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో జరగనున్న రెండో విడత ఎన్నికలకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ లో భాగంగా చేవెళ్ల మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలో జరిగే స్థానిక ఎన్నికల్లో భాగంగా రెండు స్థానాలు చన్వెల్లి, మిర్జాగూడ గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 23 గ్రామ పంచాయతీలకు నేడు ఎన్నికలు జరగనున్నాయి. 70 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మండలంలో మొత్తం వార్డులు 218 కాగా 35 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 183 వార్డు స్థానాలకు 469 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం వరకు కౌంటింగ్ నిర్వహించనున్నారు. అనంతరం ఫలితాలను వెల్లడించనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ సిబ్బందికి, నిర్వహణ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించారు. రెండో దశ ఎన్నికల నిర్వహణకు 257 మంది ఓపిఓలు, ఆర్వోలు 24, ఇద్దరు జోనల్ ఆఫీసర్స్, విధులు నిర్వహించనున్నారు.

**ఎన్నికలు సజావుగా నిర్వహించాలి**
**- డీఈవో సుశీందర్రావు**

ఎన్నికలు సజావుగా నిర్వహించాలని డీఈవో సుశీందర్రావు అన్నారు. చేవెళ్ల, షాబాద్ డిస్ట్రిబ్యూటర్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగా ఎన్నికల సిబ్బంది నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వొద్దని ఆయన సూచించారు.

# కొత్తపేటలో వెనోర సీజన్ 3 లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కొత్తపేట శ్వేతా గార్డెన్స్‌లో నిర్వహించిన వెనోర సీజన్ 3 లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభించారు బీజేపీ సీనియర్ నాయకురాలు నూకల పద్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభిం చారు. ఈ ఎగ్జిబిషన్ 13 14 తేదీలలో కొత్తపేట మహిళలకు ప్రత్యేకంగా అంద ుబా ట ులోకి తీసుకొచ్చారు. ఈ సందఠరేగా నిర్వాహకులు శ్రీలత, వెంకీ మాట్లాడుతూ, మహిళలకు నచ్చే విధంగా అన్ని రకాల సారీస్, డ్రెస్సెస్, కిడ్స్ పాటు వినోదంగా గేమ్స్ అన్ని రకాల వెరైటీలు ఉన్నాయని అన్నారు మహిళలు షా పింగ్‌తో పాటు వినోదాన్ని ఆస్వాదించేలా ఎగ్జిబిషన్‌ను రూపొందించామని పేర్కొ న్నారు. స్థానిక మహిళల నుంచి ఈ ఎగ్జిబిషన్‌కు మంచి స్పందన లభిస్తోందని తెలిపారు

# శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజకు విచ్చేయండి

## పేరు గురుస్వామి,పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ ఆహ్వానం



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు నుండి గౌరెల్లి వెళ్లే రోడ్డులో జివిస్ ఎస్టేట్స్ లో రేపు ఉదయం 10 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేరుగురు స్వామి,పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ పవిత్ర కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు,భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మైనారిటీ స్టేటస్ సర్టిఫికెట్ ప్రక్రియ సులభతరం

**-ఎన్‌సిఎంఇఐ ఛైర్మన్‌తో ఉన్నతస్థాయి సమావేశం**

**-సూత్రప్రాయంగా అంగీకరించిన మంత్రి మహమ్మద్ అజారుద్దీన్**



**హైదరాబాద్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** మైనారిటీ విద్యా సంస్థల కోసం మైనారిటీ స్టేటస్ సర్టిఫికెట్ ప్రక్రియను సులభతరం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది. ఎన్‌సిఎంఇఐ ఛైర్మన్‌తో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం అనంతరం తెలంగాణలోని మైనారిటీ విద్యా సంస్థలకు ఇది ఒక మైలురాయి అభివృద్ధి. రాష్ట్ర మైనారిటీ స్టేటస్ సర్టిఫికెట్(ఎంఎస్ సీ) జారీ ప్రక్రియలో విద్యా శాఖ ప్రమేయాన్ని పూర్తిగా తొలగించే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వ మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ సూత్రరీత్యా అంగీకరించారు. ఈ నిర?యం శనివారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కీలక సమావేశంలో తీసుకోబడింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ ఫోరం(టీపీఎస్ఎఫ్) ప్రతినిధులు, న్యూ డిల్లీకి చెందిన నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్(ఎన్.సీ.ఎం.ఈ.ఐ) గౌరవ అధికార ఛైర్మన్ ప్రొ.డా.షాహిద్ అఖ్తర్, న్యూ డిల్లీ జామియా హమ్దర్ద్ రిజిస్ట్రార్ కల్నల్ తాహిర్ ముస్తఫా, టీపీఎస్ఎఫ్ అధ్యక్షులు మహమ్మద్ అఖ్తర్ షరీఫ్, ఏఐఎంఈ అన్వర్, మొయజ్జమ్, ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ హిదాయత్ అలీ ఖాన్, క్రైస్తవ మైనారిటీ విద్యా సంస్థల ప్రతినిధులు రెవరెండ్ ఫాదర్ స్వామి, బ్రదర్ షో రెడ్డి, మైనారిటీ ప్రొఫెషనల్ కాలేజీలు ఖాజా హసన్, టీపీఎస్ఎఫ్ కార్యనిర్వాహక సభ్యులు ముబాషిర్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమం లో కార్పొరేటర్ ముద్దం



**బోయిన్ పల్లి, డిసెంబర్ 13. (ప్రజా జ్యోతి):** బోయిన్ పల్లి సీతారాంపురంలో గడ్డం వెంకటేష్ యాదవ్ నివాసంలో ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ గడ్డం వెంకటేష్ యాదవ్‌ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అయ్యప్ప స్వామి కృపతో ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ మహా పడిపూజ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్ స్వామి, మధు గౌడ్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 10 న హైదరాబాద్ లో నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం-25




**హైదరాబాద్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం తమ మూడవ ఎడిషన్‌తో హైదరాబాద్‌కు తిరిగి రానుంది. ఈ చిత్రోత్సవం జనవరి 10, 11 తేదీలలో హైదరాబాద్ లో జరుగనుంది. ఈశాన్య రాష్ట్రాలు, తెలంగాణ మధ్య సాంస్కృతిక సమ్మేళనంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా ఇది నిలవనుంది. తెలంగాణ గవర్నర్ కార్యాలయం మరియు తెలంగాణ సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహించ బడుతున్న ఈ చిత్రోత్సవం, ఈశాన్య రాష్ట్రాలతో కళాత్మక, సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడంలో రాష్ట్రానికి పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తుందని నిరి 9 ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మోని దేవి ఖౌండ్ తెలిపారు. ఈ సంవత్సరం, ఈ ఉత్సవానికి వివిధ విభాగాలలో 176 చిత్రాలు తమ ఎంట్రీలు పంపించాయని, వీటిలో 40 ఫీచర్ ఫిల్మ్‌లు, 65 షార్ట్ ఫిల్మ్‌లు, 56 లఘు చిత్రాలు, 15 డాక్యుమెంటరీలు ఉన్నాయన్నారు. జాతీయ, ప్రపంచ చలనచిత్ర రంగంలో ఈ చిత్రోత్సవానికి పెరుగుతున్న ఆదరణను చాటి చెబుతోందని, ఎంపికైన చిత్రాల నుండి టాప్ 19 చిత్రాలు హైదరాబాద్‌లో జరిగే చివరి రౌండ్‌లో ప్రదర్శించ బడతాయన్నారు. వీటిలో ఫీచర్ ఫిల్మ్ 6, షార్ట్ ఫిల్మ్ 5, లఘు చిత్రం 5, డాక్యుమెంటరీ 3 ఉన్నాయి. ఆల్ అస్సాం సినీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, 'గముస' అనే స్వఛ్ఛంద సంస్థ ఈ కార్యక్రమ నిర్వహణలో నిరి9కి సహకరిస్తున్నాయని, తెలంగాణ ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం కేవలం ఒక ఫెస్టివల్ మాత్రమే కాదు. ఇది కథలు, సంస్కృతులు, అనుబంధాల ఉద్యమం అన్నారు. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం అనేది సినిమా ద్వారా భారతదేశపు ఈశాన్య ప్రాంతాన్ని, తెలంగాణను దగ్గర చేయడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని చెప్పారు.

# ముత్యాల శంకర్ రెడ్డి జీవితం సిపిఐ పార్టీకి అంకితం

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి**



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)** తన తుది శ్వాస వరకు భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషిచేసిన కామ్రేడ్ ముత్యాల శంకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రాచారి అన్నారు.దివంగత సిపిఐ నాయకులు ముత్యాల శంకర్ రెడ్డి ఏడవ వర్ధంతిని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 1 లోని ఆయన కుమారుడు,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి నివాసంలో అందోజు రవీంద్ర చారి విచ్చేసి ముత్యాల శంకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా పార్టీ కోసం కొంత సమయాన్ని కేటాయిస్తారని కానీ ముత్యాల శంకర్ రెడ్డి అందుకు భిన్నంగా కుటుంబం కంటే తనకు పార్టీ శ్రేయస్సు ముఖ్యమని పార్టీని కుటుంబంగా భావించి సిపిఐ పార్టీకి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు .తన స్వగ్రామం రాచకొండ సమీపంలోని నారాయణపురం మండలం మహమ్మదాబాద్ గ్రామంలో నేతాజీ యువజన సంఘాన్ని స్థాపించి ఆ సంఘం పేరుతో సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు.మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ ఏర్పాటులో ఆయన ముఖ్య భూమిక ఎ ఓోషించారన్నారు.రైతు కూలి సంఘంలోనూ ఆయన చేశారన్నారు.చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న కూలీలకు పనికి తగ్గ జీతం ఇవ్వాలంటూ ఆయన పోరాటం చేశారన్నారు.నేడు ఆయన కుమారుడు ముత్యాల యాదిరెడ్డి ఆయన వారసుడు గానే కాకుండా,తన తండ్రి ఆశయాలకు కూడా వారసుడుగా ఉంటూ కమ్యూనిస్టు పార్టీ అండతో తనతో పాటుగా ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేసేందుకు ఎన్నో భూ పోరాటాలు కొనసాగించి ఇల్లు లేని నిరుపేదలందరికీ గూడు కల్పించడం జరిగిందన్నారు.భౌతికంగా ముత్యాల శంకర్ రెడ్డి తమ మధ్య లేకపోయినా ఆయన కుమారుడి రూపంలో నిరుపేదల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు కొనసాగిస్తున్నారన్నారు.అనంతరం ముత్యాల శంకర్ రెడ్డి సతీమణి ముత్యాల సత్తెమ్మ,కుమారుడు ముత్యాల యాదిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పబ్బతి లక్ష్మణ్,శేఖర్ రెడ్డి,అజ్మీర్ హరి సింగ్ నాయక్,కేతరాజు నరసింహ,వేషాల నరసింహ,నారాయణరెడ్డి,డౌల రాములు,మంగళపల్లి రవి,సైదులు,కాసిం,గణేష్ నాయక్,అరుణ, నవనీత,దేవమ్మ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# తూముకుంటలో ఇంటి స్థలాన్ని కబ్జా చేస్తున్నారు... కాపాడండి

**-ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి ప్లాట్ కబ్జా**
**- న్యాయం కోసం ఎద్దు నాగేష్ ను ఆశ్రయిస్తే దుష్ప్రచారం చేస్తున్నారు**
**- మీడియా ముందు గోడు వెళ్ళబోసుకున్న బాధితుడు మెండు అనిల్ కుమార్**




**శామీర్ పేట్, డిసెంబర్ 13,(ప్రజాజ్యోతి)**పైసా పైసా కూడబెట్టి కష్టపడి కొనుక్కున్న ప్లాట్ ను కొంతమంది నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తన ప్లాట్ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని బాధితుడు మెండ్ అనిల్ కుమార్ శనివారం శామీర్ పేట్ మండలంలోని ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించి విలేకరుల సమావేశంలో తమ గోడును వెల్లబోసుకున్నాడు. విశాఖపట్నం కు చెందిన మెండు అనిల్ కుమార్ తూంకుంట మున్సిపాలిటి, రెడ్డి కాలనీలో సర్వే నెంబర్ 286,332లో గూడురు నాగిరెడ్డికి చెందిన స్థలంలో సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి 2018లో ఏజిపిఎ చేసుకుని లే అవుట్ చేశారనీ,ఈ లే అవుట్ లో 133 గజాల ప్లాట్ ను కొనుగోలు చేసిన అనిల్ కుమార్ 2019లో ఆ స్థలంలో ఓ గదిని నిర్మించుకోగా అధికారులు పరిశీలించి ఇంటి నెంబర్ 5-69/133/1 ఇచ్చారని,అప్పటి నుంచి ఆ ఇంటి కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు చెల్లిస్తున్నానని మీడియా ముందు తెలిపాడు. తాను ఉద్యోగరిత్యా స్థానికంగా తూంకుంటలో ఉండకపోవడంతో కొందరు రియల్ వ్యాపారులు ఫోర్జరీ డాక్యుమెంట్ (నోటరి) సృష్టించి గత రెండు, మూడు నెలలుగా తన ప్లాటు ను అక్రమంగా కబ్జా చేశారని ఆరోపించారు. ప్లాట్ కబ్జాదారులు పలుమార్లు ఫోన్లో మాట్లాడుతూ 2022 నుంచి ఆ ఇల్లు మా పేరుపై ఉందని నువ్వు ఎట్లా వస్తావ్ అని బెదిరిస్తున్నాడని మెండు అనిల్ కుమార్ ఆరోపించారు. దీంతో స్థానికంగా ఉన్న మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ ను సంప్రదించానని, దీంతో కబ్జాకోరులు ఎద్దు నాగేష్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. న్యాయం కోసం ఆయనతో కలిసి మీడియాను అశ్రయించానని నాకు న్యాయం చేయాలని కోంారు.శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఇక్కడ నాయం జరుగలేదని దీంతో కమిషనర్ కు ఫిర్యాదు చేశానని మీడియాకు వెల్లడించారు.

# ఎన్నికల పోలింగ్‌కు..అన్ని ఏర్పాట్లు పూర్తి

- నేడే పోలింగ్... నేడే కౌటింగ్
- ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పోలింగ్
- మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు
- నేడు తేలనున్న తలకొండపల్లిలో ఆశావాద సర్పంచ్‌ల భవితవ్యం
- ఓటర్లు పోలింగ్ వద్దకు తమ గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి





**తలకొండపల్లి డిసెంబరు13 (ప్రజాజ్యోతి):** సుదీర కాలం తర్వాత ఎప్పుడెప్పుడు అనే గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల పోలింగ్ ఆదివారం జరుగనుం ది.తలకొండపల్లి మండలంలో నేడు జరిగే సర్పంచ్ రెండో విడత ఎన్నికల పోలిం గ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.తలకొండపల్లి మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఆర్సీ(డిస్ట్రీ బ్యూషన్ రిసెప్షన్ సెంటర్)ను ఎర్పాటు చేశారు.శనివారం ఉదయం 9గంటలకు మండలా నికి పీవో,ఏపీవోలు,ఓపీవోలకు కేటాయించిన కౌంటర్‌లో రిపోర్ట్ చేసారు.మండల లో 32 గ్రామపంచాయతీలలో 3 గ్రామాల సర్పంచ్‌లు ఏకగ్రీవం అయ్యాయి .మాదాయిపల్లిలో సర్పంచ్ అభ్యర్థి మాత్రమే ఏకగ్రీవం కావడంతో 30 గ్రామాలలో ఎన్నికల పక్రియ జరుగుతుంది.మండలంలో 29 గ్రామపంచాయతీలకు 85 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు.223 వార్డు సభ్యులకు 567మంది వార్డు సభ్యులు బరిలో నిలిచారు.నేడు ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుంది.మధ్యాహ్నం 2గంటలకు సర్పంచ్,వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుంది.సాయంత్రం నుంచి రాత్రి వరకు గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు,వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించ నున్నారు.గ్రామ పంచాయతీల్లో గెలుపొందిన వారిలో మెజార్టీ వార్డు సభ్యుల మద్దతులో ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను అధికారులు నిర్వహిం చనున్నారు .మెజార్టీ ఉన్న వార్డు సభ్యుడు ఉప సర్పంచ్‌గా ఎన్నికకానున్నారు.ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీఓ తెలిపారు.మండలంలో 11 రూట్లు,30 మంది ఆర్వోలు,256 మంది పీవోలు,21 బస్సులు 450 మంది పోలీస్ సిబ్బం దితో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.నోడల్ ఆఫీసర్లుగా తలకొండపల్లి ఎమ్మార్వో ,ఎంపీడీఓ,ఎంఈఓలు వ్యవహరిస్తారని ఆర్డీఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ కుమార్,ఎంపీడీవో శ్రీకాంత్,ఎంఈఓ చాంప్లా నాయక్,ఏఈ ప్రణీత్ వివి శాఖల అధికారులు,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించేలా విద్యార్థులు ఎదగాలి

- ఘనంగా ఐ పీ ఈ లో స్నాతకోత్సవం
- విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేసిన గవర్నర్







**శామీర్ పేట్, డిసెంబర్ 13,(ప్రజాజ్యోతి)** విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులే కాదు దేశం గర్వించేలా ఎదగాలి అని రాష్ట్ర గవర్నర్ జిషు? దేవ్ వర్మ అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండల కేంద్రంలోనిఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజస్ కళాశాలలో 2025విద్యా సంవత్సరానికి గాను స్నాతకోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గవర్నర్ జిషు? దేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తిరు?లైన విద్యార్థులకు, మెడల్స్ తో పాటు పట్టాలు ప్రధానం చేశారు. మొత్తం ఐదు వందల ముప్పై మంది ఉతిర?త సాధించారు. ఉత్తిర?త సాధించిన విద్యార్థులకు గవర్నర్ పట్టాలు అందజేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూయువ విద్యార్థులు భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలు కావాలని ఆకాంక్షించారు. సామజిక మాధ్యమాలు వినియోగించుకుని అట్టడుగునా వున్నా ప్రజలను అభివృద్ధి పదంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. రత్న ప్రభ లీడర్షిప్ అవార్డు గూర్చి ప్రస్థావిస్తూ మహిళల సాధికారిత ప్రాముఖ్యతను వివరించారు. ఎదుటి వారి సంతోషంలో మన సంతోషాన్ని చూసుకోవాలనీ గవర్నర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఐ పి ఈ (బి ఓ జి) ప్రెసిడెంట్ మాధవరావు, ప్రొఫెసర్ శ్రీనివాస మూర్తి, ఐ పి ఈ బోర్డు సభ్యులు ప్రసాదరావు, మహర అలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ లో ఘనంగా జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 13(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం రవి నారాయణ రెడ్డి నగర్ లో,సోమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో, డి రమణ కన్య స్వామి అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు అయ్యప్ప స్వామి నామస్మరణలు, భజనలతో ఆలయ పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమ్రోగింది. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ సందర్భంగా నిర్వాకులు పొన్నాడ మురళి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యసంపన్నంగా, సుఖసంతోషాలతో జీవించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పికిల్‌బాల్ లీగ్ తొలి సీజన్ అదుతేంగా ముగింపు..

- ఛాంపియన్‌గా 'క్రెడికాన్ మావెరిక్స్'




**ఖైరతాబాద్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి)** హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్ తొలి సీజన్ అత్యంత ఉత్సాహంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ 'ది లీగ్' వేదికగా జరిగిన తుది పోరులో క్రెడికాన్ మావె రిక్స్ జట్టు అఖండ విజయం సాధించి, తొలి సీజన్ ఛాంపియన్‌గా నిలిచింది. మావెరిక్స్ జట్టు అదుతే ప్రదర్శన చేసి, 4%--%3 తేడాతో విజ యాన్ని ఖరారు చేసుకుంది. ఈ విజయంతో హెచ్‌పీఎల్ చరిత్రలో తొలి టైటిల్ విజేతలుగా క్రెడికాన్ మావెరిక్స్ జట్టు తమ పేరును లిఖించుకుంది. సుమారు 2,000 మంది పికిల్‌బాల్ క్రీడాభిమానులు ఈ అత్యంత ఉత్కంఠ భరితమైన ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించడానికి వచ్చారు. ఇది హైదరాబాద్‌లో పికిల్‌బాల్ క్రీడపై పెరుగుతున్న ఆసక్తిని, ఈ లీగ్ ఎంత వేగంగా ప్రజాదరణ పొందుతుందో తెలియజేస్తుంది. విజేతగా నిలిచిన క్రెడికాన్ మావెరిక్స్ జట్టు ట్రోఫీతో పాటు రూ. 6 లక్షల నగదు బహుమతిని గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన ఆల్ స్టార్స్ జట్టు తమ అదుతే ప్రదర్శన తర్వాత రూ. 3 లక్షల నగదు బహుమతిని అందుకుంది. చివరి రాత్రి క్రీడ, వినోదం కలగలిసి సాగింది. మ్యాచ్ మధ్యలో ప్రముఖ గాయకుడు లక్కీ అలీ, అతని బృందం ప్రదర్శించిన పాటలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. తొలి సీజన్ విజయవంతంపై స్పందిస్తూ, సెంటర్ కోర్ట్ స్పోర్ట్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్, హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్ కో ఫౌండర్ యశ్వంత్ బియ్యాల మాట్లాడు తూ.. "ఈ ఫైనల్స్, హెచ్‌పీఎల్ ముఖ్య లక్షణాలైన.. ఉత్కంఠ, సామాజిక అను బంధం, వినోదం అన్నింటినీ బలంగా చూపించింది" అని అన్నారు.ఆల్ స్టార్స్ జట్టుకు చెందిన సమీర్ వర్మ 'మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్' అవార్డును గెలుచుకున్నారు.

# పాపిరెడ్డి నగర్ డివిజన్ ను ఏర్పాటు చేయాలి

**కూకట్ పల్లి డివిజన్ వన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు మురళీ కృష**





**కూకట్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** పాపి రెడ్డి నగర్ డివిజన్ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని కూకట్ పల్లి డివిజన్ వన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు మురళీ కృష? అన్నారు.నూతనంగా ఏర్పడిన డివిజన్ ల పెంపులో భాగంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ పేరు ను డివిజన్ గా ఏర్పాటు చేయాలని డివిజన్ వన్ బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు మురళి కృష? ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధికంగా బీసీలు ఉన్న ఓట్ల శాతాన్ని, పేద, మధ్యతరగతి ప్రజలను, ఇతర విభాగాలను పరిగణలోకి తీసుకొని నూతనంగా ఏర్పడిన కమల ప్రసన్న నగర్ డివిజన్ ను మార్చి పాపిరెడ్డి నగర్ డివిజన్ గా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హైకోర్టు న్యాయవాదిగా దాసరి కార్తిక్ యాదవ్



హైదరాబాద్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) : ఎల్బీనగర్ యశోద నగర్ కాలనీకి చెందిన దాసరి కార్తీక్ యాదవ్ శనివారం హైకోర్టు అడ్వకేట్ గా ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు అడ్వకేట్ గా ప్రమాణ స్వీకారం చేసిన కార్తీక్ యాదవ్ తల్లిదండ్రులు దాసరి వసంత అజయ్ కుమార్ యాదవ్, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తపల్లి లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీ చోరీ



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 13** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలో కొత్తపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయంలో దాదాపు ఏడు సంవత్సరాల నుండి జమ చేసిన హుండీని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. శనివారం ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చిన భక్తులు గమనించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే నవాపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## తుంకుల్ గడ్డ కబడ్డీ పోటీలకు ఘన ముగింపు..

### - విజేతలకు బహుమతులు అందజేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యుబ్



**పరిగి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** తుంకుల్ గడ్డ విద్యారంగాపూరి వారియర్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కబడ్డీ పోటీలు ఉత్సాహంగా ముగిశాయి. ఈ పోటీల్లో మొత్తం 11 జట్లు పాల్గొనగా, న్యూ బ్రిలియంట్ స్కూల్ జట్టు విజేతగా నిలిచింది. కొడంగల్ కింగ్స్ జట్టు రన్నర్స్‌గా నిలిచి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా విజేతలు, రన్నర్స్‌కు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యుబ్ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో మరింత నైపుణ్యం సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా పోటీ పడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సర్వర్, శ్రీశైలం, వెంకటేష్, మల్లేష్, ముజామిల్, శ్రీనివాస్ పిటి తదితరులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కబడ్డీ పోటీలను ఉత్సాహంగా వీక్షించారు.

# మహాత్మా నగర్‌లో బస్తీ బాట నిర్వహించిన బానుక నర్మద

### - డ్రైనేజ్, త్రాగునీటి సమస్యలు వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ







**బోయిన్ పల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డు మహాత్మా నగర్‌లో శనివారం కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద ఆధ్వర్యంలో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బానుక నర్మద మహాత్మా నగర్‌లోని పలు వీధుల్లో పర్యటిస్తూ స్థానికుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. బస్తీ వాసులు ప్రధానంగా డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందని, తమ కాలనీ నుంచి ప్రధాన డ్రైనేజ్ లైన్‌కు సరైన నిర్మాణం లేకపోవడంతో మురుగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే త్రాగునీటి కొరత ఉందని, స్థానికంగా నిర్మించబోయే దేవాలయానికి సహాయం అందించాలని కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన బానుక నర్మద మల్లికార్జున్, డ్రైనేజ్ లైన్ నిర్మాణ సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్రాగునీటి సమస్యపై కంటోన్మెంట్ బోర్డు అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే బస్తీలో నిర్మించబోయే దేవాలయానికి తమ వంతు సహాయం తప్పకుండా అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు ప్రేమ్ కుమార్, రాజు, ప్రభు, ఖదీర్, మునియమ్మ, జమీన్, నీలమ్మ, రాధ భాయి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తండాలో సబావత్ దీపిక మోహన్ నాయక్ గెలుపు ఖాయం

### - ఆడపడుచులకి బొట్టు పెట్టి మరి అమ్మ నాకు ఓటు వేయండి అంటూ ప్రచారం
### - పెద్దమ్మ తండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మాజీ సర్పంచ్
### - పెద్దమ్మ తండాను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం
### - కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పెద్దమ్మ తండా సర్పంచ్ అభ్యర్థి సబావత్ దీపిక మోహన్ నాయక్





**మహేశ్వరం, డిసెంబర్ 13,(ప్రజా జ్యోతి)** పెద్దమ్మ తండాలో సబావత్ దీపిక మోహన్ నాయక్ గెలుపు ఖాయం అని పెద్దమ్మ తండా సర్పంచ్ అభ్యర్థి సబావత్ దీపిక మోహన్ నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం పెద్దమ్మతమ్మ గ్రామంలో దీపిక మోహన్ నాయక్ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తండా సర్పంచ్ అభ్యర్థి సబావత్ దీపిక మోహన్ నాయక్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ఓటమి భయంతో గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సబావత్ దీపిక మోహన్ నాయక్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. దీపిక మోహన్ నాయక్ ప్రచారం చేయడంలో అన్ని పార్టీలో కన్నా ముందున్నారు. గ్రామంలో ఉన్న ఆడపడుచులకి బొట్టు పెట్టి మరి అమ్మ నాకు ఓటు వేయండి అంటూ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. పాలకుడిగా కాదు సేవకుడిగా చేస్తా.. పదవి కోసం రాలేదు మన ఊరి అభివృద్ధి కోసం వచ్చాను.. మాజీ సర్పంచ్ మా ప్యానల్ నుండి ఉన్న వార్డ్ మెంబర్ లను ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి తప్పుకునేలా చేశారని దయచేసి మా గ్రామ ప్రజలకి విజ్ఞప్తి చేస్తున్నది ఏమనగా నా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మార్కెట్ కమిటీ చైర్మన్ తనయుడు సభావాత్ నరేందర్ నాయక్, యూత్ అధ్యక్షుడు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రెండవ విడత ఎన్నికల డీఆర్‌సీ కేంద్రాల పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):** పేస్-2 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లాలోని పలు డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించారు. నవాబ్‌పేట్, మోమిన్‌పేట్, మర్పల్లి, కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేంద్రాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు, భద్రత అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా భద్రతతో, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. రవాణా మార్గాల్లో బందోబస్తు, కేంద్రాల్లో పోలీస్ పహారా పటిష్టంగా ఉండాలని తెలిపారు.

# సాంస్కృతిక వైభవంతో ముగిసిన శ్రీ రాధా గోవింద రథయాత్ర

## హరే కృష్ణ మూమెంట్, హైదరాబాద్ రథయాత్రలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వేలాది మంది భక్తులు

**నార్సింగి కోకాపేట, హైదరాబాద్ – డిసెంబర్ 13, 2025 (శనివారం)** :హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన భవ్యమైన 4వ వార్షిక శ్రీ రాధా గోవింద రథయాత్ర శనివారం కోకాపేటలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. ఈ మేరకు వేలాది మంది భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో, సంస్కృతి, సాంప్రదాయాలతో రథయాత్రను మహోత్సవంలా జరుపుకున్నారు.ఈ మేరకు రథంపై సుందరంగా అలంకరించబడిన శ్రీ శ్రీ రాధా గోవిందుల సుందరమైన విగ్రహాలు దివ్య రూపంలో విరాజిల్లగా, భక్తులు అపారమైన ఉత్సాహంతో రథాన్ని ముందుకు లాగారు. రథయాత్ర మార్గంలో భక్తులు సంకీర్తనలు, భజనలతో మార్మోగించారు. ఈ క్రమంలోనే భక్తులకు ప్రసాదం పంపిణీ, ఆధ్యాత్మిక సేవలతో కోకాపేట ప్రాంతం అంతా శోభాయామానంగా మారిపోయింది.శ్రీ కృష్ణ గోసేవ మండల గోశాలలో ప్రారంభమైన రథయాత్ర, గండిపేట మెయిన్ రోడ్ 'వై' జంక్షన్ నుంచి కోకాపేట 'ఎక్స్' రోడ్, అల్లు స్టూడియోస్, 7 హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ, రాజపుష్ప ఆత్రియా, గోల్డెన్ మైల్ రోడ్ మీదుగా హరేకృష్ణ హెరిటేజ్ టవర్ ప్రాజెక్టు స్థలానికి చేరుకుంది. మార్గమధ్యంలోని నివాసులు రథంపై పూలు చల్లుతూ, ప్రార్థనలు చేస్తూ దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజా %–% అర్చనల కోసం ఏర్పాటైన ఆధ్యాత్మిక స్టాళ్ల వద్ద భక్తులు కొబ్బరికాయలు, పూలు, పండ్లు మొదలైన నైవేద్యాలు సమర్పించారు. ప్రకాశవంతమైన దీపాలతో, పూలతో రమణీయంగా అలంకరించబడిన రథం, ఆధునిక భద్రతా సౌకర్యాలైన ు ఎయిర్ బ్రేక్స్, స్టీరింగ్ వ్యవస్థ, కానోపీ అడ్జస్ట్మెంట్ సిస్టమ్ తదితరాలతో సిద్ధం చేయబడింది. సుమారు 500 మందికిపైగా భక్తులు రథాన్ని సమిష్టిగా లాగుతూ భక్తిని, ఐక్యతను ప్రదర్శించారు. వాలంటీర్లు, అనౌన్స్మెంట్ టీమ్‌లు, భద్రతా బృందాలు సమన్వయంగా సేవలు అందించి దైవ సేవలో తరించారు.కార్యక్రమాల్లో తొలుత ప్రథమ పూజ, ప్రథమ ఆరతిని నిర్వహించి అనంతరం అతిథుల చేతుల మీదుగా ఏర్పాటు చేసిన రథయాత్ర మార్గం పరిశుద్ధ కార్యక్రమం నిర్వహణతో ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గౌరవనీయులైన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ నగేశ్ భీమపాక గారు హాజరయ్యారు. శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ (ఎంటెక్, ఐఐటీ%–%మద్రాస్), అధ్యక్షులు ు హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ %ు% ప్రాంతీయ అధ్యక్షులు ు అక్షయపాత్ర ఫౌండేషన్ (తెలంగాణ %ు% ఆంధ్రప్రదేశ్) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రథయాత్రలో భాగంగా భక్తులు హరిదాసుల భజన%–%కీర్తనలు ఆలపిస్తూ, వేదసాహిత్య పుస్తకాలను పంపిణీ చేశారు. పిల్లల వేషధారణ నాటికలు, బేసిల్ ఉడ్స్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, రంగు రంగుల రంగోలీలు, కోలాటం నృత్యాలతో రథయాత్ర మరింత ఆకర్షణీయంగా మారింది. దాదాపుగా 20,000 మందికిపైగా భక్తులకు దొన్న ప్రసాదం పంపిణీ చేయబడింది. సాయంత్రం నిర్వహించిన వైవిధ్యభరితమైన పటాకుల ప్రదర్శన ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వెలుగులతో నింపింది.హరేకృష్ణ హెరిటేజ్ టవర్ స్థలంలో కార్యక్రమం ముగింపు సందర్భంగా శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస ప్రభూజీ ప్రవచనం మరియు మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు విందు ప్రసాదం అందించారు.తన ప్రవచనంలో ప్రభూజీ, రథయాత్ర యొక్క చారిత్రక గురించి, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, శ్రీ చైతన్య మహాప్రభువు సంకీర్తన ఉద్యమం మరియు విశ్వగురు శ్రీల ప్రభుపాదుల ప్రపంచ వ్యాప్త కృష్ణభక్తి ప్రచార యజ్ఞంతో అనుసంధానిస్తూ వివరించారు.విశ్వగురు శ్రీల ప్రభుపాదుల బోధనల ప్రకారం "రథయాత్రలో పాల్గొనడం అంటే భగవంతుడైన శ్రీకృష్ణునితో నేరుగా సత్సంగం కావడమే. రథంపై విరాజిల్లుతున్న శ్రీకృష్ణుడిని దర్శించేవారెవ్వరైనా, రథానికి అంగుళం సేవ చేసినా లేదా కీర్తనలో పాల్గొన్నా, అపారమైన ఆధ్యాత్మిక లాభాన్ని పొందుతారు. దైవంతో భాగస్వామ్యం ప్రతి జీవుడికి విమోచనాన్ని ప్రసాదిస్తుంది. రథయాత్ర అనేది దైవికోత్సవం. ఇందులో భగవంతుడే స్వయంగా బయటకు వచ్చి అందరిని ఆశీర్వదిస్తాడు. మన ఇంట్లోకీ, హృదయంలోకీ ప్రవేశించి మన కష్టాలను తొలగించి, మన చైతన్యాన్ని ఉన్నత స్థితికి చేర్చే ఉత్సవమే ఈ రథయాత్ర అని ప్రభూజీ గుర్తు చేశారు". ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన విశిష్ట అతిథులు, భక్తులు, వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు ప్రభూజీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రథయాత్ర వంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సమాజంలో శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని హరేకృష్ణ మూమెంట్ సంస్థ పునరుద్ఘాటించింది. భక్తుల సౌకర్యార్థం ఉత్తమమైన ఏర్పాట్లు చేయడం ద్వారా రథయాత్రను మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిగా తీర్చిదిద్దడం జరిగింది.
























